# కాంగ్రెస్‌లో బీసీలకు తీవ్ర అన్యాయం

- బీఆర్ఎస్ అభ్యర్థులకే మున్నూరుకాపుల మద్దతు
- సీఎం కేసీఆర్ బీసీల పక్షపాతి: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గాలి అనిల్‌కుమార్



మెదక్: మున్నూరుకాపు సంఘం సమావేశంలో మాట్లాడుతున్న అనిల్‌కుమార్

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 18: కాంగ్రెస్ పార్టీలో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర నేత గాలి అనిల్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పిట్లంబేష్ మున్నూరుకాపు సంఘ భవనంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బట్టి ఉదయ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి అనిల్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో వెనుకబడిన వర్గాలకు తగిన ప్రాధాన్యత లేదని, బీసీలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం మాత్రమే న్యాయం చేస్తుందన్నారు. బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తూ మున్నూరుకాపులకు సీఎం కేసీఆర్ 10 టికెట్లు ఇచ్చారన్నారు. పనికి రాని సర్వేలను అడ్డుపెట్టుకుని కాంగ్రెస్ బీసీలపై లేనిపోని ప్రయోగాలు చేస్తోందన్నారు. 40 శాతం ఉన్న బీసీలు పట్టించుకొని కాంగ్రెస్ ఎలా అధికారంలోకి వస్తుందని ఎద్దేవా చేశారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా ఆదివారం నుంచి గ్రామగ్రామాన తీర్మానాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో టీబీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఉగ్గే శ్రీనివాస్ పటేల్, జిల్లా మున్నూరుకాపు సంఘం నాయకులు చంద్రశేఖర్, మల్లేశం, గంగాధర్, గట్టేశ్, నాగభూషణ, మహిపాల్, శివ, శ్రీనివాస్, రాము, వినోద్, రాజు పాల్గొన్నారు.



న్యాయవిజ్ఞాన సదస్సులో జూనియర్ సివిల్ జడ్జి అనిత

## చట్టాలపై అవగాహన ఉండాలి

- 'న్యాయవిజ్ఞాన సదస్సు'లో జూనియర్ సివిల్ జడ్జి అనిత

నర్సాపూర్, నవంబర్18: చట్టబద్ధమైన అనుమతులు లేకుండా రోడ్లపైన వాహనాలు నడుపుతూ ప్రమాదాలు కలిగిస్తే చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారని జూనియర్ సివిల్ జడ్జి అనిత హెచ్చరించారు. శనివారం నర్సాపూర్ కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి అనిత ఆధ్వర్యంలో 'న్యాయవిజ్ఞాన సదస్సు' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.18 ఏండ్లు నిండి వాహనాలు నడిపే వ్యక్తులు లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఆనంద్‌కుమార్, స్వరూపరాణి, హైకోర్ట్ సీనియర్ న్యాయవాది రాజేంద్రకృష్ణ పాల్గొన్నారు.

## అధికారంలోని రాగానే అసైన్డ్ భూములకు పట్టాలు

- బీఆర్ఎస్ నర్సాపూర్ నియోజకర్గం ఇన్‌చార్జి ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి



చిలిపిచెడ్: బద్రియ తండాలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్

చిలిపిచెడ్, నవంబర్ 18: సీఎం కేసీఆర్ మూడోసారి సీఎం అయిన వెంటనే రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీల అసైన్డ్ భూములకు పట్టాలిచ్చి.. పూర్తి హక్కులు కల్పిస్తామని బీఆర్ఎస్ నర్సాపూర్ నియోజకర్గం ఇన్‌చార్జి ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి అన్నారు. శనివారం చిలిపిచెడ్ మండలంలోని బద్రియ తండాలో ప్రజలు, నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి నర్సాపూర్ అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. గిరిజన తండాలు గ్రామ పంచాయతీ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని, పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని అభివృద్ధిలో దేశంలోనే నంబర్ వన్‌గా కేసీఆర్ నిలువుతున్నారని కొనియాడారు. ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి సునీతారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా జడ్పీ కో అప్షన్ సభ్యుడు మన్సూర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అశోక్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విశ్వంభర స్వామి, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



పిల్లుట్లలో బాధిత కుటుంబానికి ఆర్థికసాయం చేస్తున్న గంగాధర్

## బాధిత కుటుంబాలకు దాతల సహకారం

శివ్వంపేట, నవంబర్ 18: మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన చాకలి దుర్గయ్య శనివారం మృతి చెందడంతో బాధిత కుటుంబానికి దాతలు ఆర్థికసాయం చేశారు. పిల్లుట్ల సర్పంచ్ పెద్దపులి రవి రూ.ఐదు వేలు, బీఆర్ఎస్ మండల కోశాధికారి బండారి గంగాధర్ రూ.ఐదు వేల నగదును అందజేసి బాధిత కుటుంబానికి ఆసరాగా నిలిచారు. మండలంలోని దొంతి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన నంబర్ దుర్గయ్య కుటుంబానికి జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమాల్లో దొంతి ఎంపీటీసీ కొదాస్ లక్ష్మీకుమార్, ఉపసర్పంచ్ సత్యనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ, ఆత్మకమిటీ డైరెక్టర్ భిక్షపతి, పెద్దపులి సతీశ్, పిల్లి మధు, కుమ్మరి నాగరాజు తదితరులు ఉన్నారు.



చిలిపిచెడ్: చిట్కుల్‌లో పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న ఎంపీవో

## చిట్కుల్‌లో పోలింగ్ బూత్ పరిశీలన

చిలిపిచెడ్, నవంబర్ 18: ప్రతి పోలింగ్ బూత్‌లో నీటి సౌకర్యం, ర్యాంపులు, విద్యుత్ సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని ఎంపీవో రమేశ్ అధికారులకు సూచించారు. శనివారం మండలంలోని చిట్కుల్ హై స్కూల్‌లో పోలింగ్ బూత్‌ను ఏపీవో శ్యామ్‌కుమార్‌తో కలిసి ఆయన పరిశీలించారు.

## గంగపుత్రులకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

శివ్వంపేట, నవంబర్ 18: బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం గంగపుత్రుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నదని 'గోమారం గంగపుత్ర సంఘం' సభ్యులు అన్నారు. శనివారం మెదక్ ఫిషరీస్ శాఖ నుంచి వచ్చిన లక్షా తొమ్మిది వేల చేప పిల్లలు కట్లబొచ్చె, బంగారు తీగ, రవ్వతో పాటు పలు రకాల చేప పిల్లలను బిజిలీపూర్ వీరప్పచెరువు, నవాబ్‌పేట ఎర్రకుంట చెరువుల్లో వదిలారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**నర్సాపూర్ నియోజకవర్గం వ్యాప్తంగా ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులు**



నర్సాపూర్ మున్సిపాలిటీలో ప్రచారాన్ని నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



పెద్దగొట్టిముక్కలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

నర్సాపూర్/శివ్వంపేట/కొల్చారం, నవంబర్18: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతున్నదని మున్సిపల్ వైస్ చైర్మన్ నయీమొద్దీన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్ అన్నారు. శనివారం నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని 13, 14వ వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి విజయం కోసం ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో నర్సాపూర్ మున్సిపల్ అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. వీధి వీధికీ సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్‌లను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. తొమ్మిదిన్నర ఏండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని వారు ధీమా వ్యక్తం చేశారు. ప్రచారంలో భాగంగా ఎక్కడికి వెళ్లినా భారీ స్పందన వస్తుందని, ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు సైనికుడిలా పనిచేయాలన్నారు. మూడోసారి బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యంగౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, మైనార్టీ అధ్యక్షుడు రావూఫ్, బీఆర్ఎస్ నాయకులు నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

☛ శివ్వంపేట మండలం శివాయిగూడెం, పెద్దగొట్టిముక్క, చెన్నాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డికి మద్దతుగా కారు గుర్తుకు ఓటెయ్యాలని ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, ఆత్మకమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటరాంరెడ్డి, వైస్ ఎంపీపీ రమాకాంత్‌రెడ్డి, బీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేశం, సర్పంచులు చంద్రకళ శ్రీశైలంయాదవ్, భారతి భిక్షపతి, ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు నవీన్ తదితరులు పాల్గొన్నారు.


☛ మన ఓటు కారు గుర్తుకే.. అంటూ కొల్చారం మండల కిష్టాపూర్‌లో సర్పంచ్ గోదావరి ఆధ్వర్యంలో నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో వివరిస్తూ మళ్లీ మన ఓటు కారు గుర్తుకే అంటూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచారంలో గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు అక్కెం రవి, కర్రె నారాయణ, వరిగుంతం నాగరాజు,శంకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



కొల్చారం: కిష్టాపూర్‌లో ఇంటింటి ప్రచారంలో సర్పంచ్ గోదావరి, బీఆర్ఎస్ శ్రేణులు

## అభివృద్ధిని చూసి ఓటేయ్యండి

**బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి కొడుకు శశిధర్‌రెడ్డి**



చిట్కుల్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి కొడుకు శశిధర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

చిలిపిచెడ్, నవంబర్ 18: గ్రామాల్లో బీఆర్ఎస్ హయాంలో కండ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధిని చూసి కారుగుర్తుకు ఓటేయ్యాలని నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి కొడుకు వాకిటి శశిధర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చిట్కుల్, బద్రియ తండా, గుజిరి తండాలో చిలిపిచెడ్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డిని గెలిపించాలని శశిధర్‌రెడ్డి ప్రచారం చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు అశోక్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విశ్వంభర స్వామి, రైతు బంధు సమితి అధ్యక్షుడు రాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ధర్మారెడ్డి, వైస్ చైర్మన్ రాంచెంద్రారెడ్డి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బెస్త లక్ష్మణ్, ఆయా గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.